క్లుప్తంగా

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో 'రేస్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్ పర్సన్ వసంత

కోదాడరూరల్ : జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటీ, మెడికల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆ కళాశాల చైర్ పర్సన్ బాణాల వసంత వెంకట్‌రెడ్డి సోమవారం తెలిపారు. కేటగిరిల వారీగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంకు, పి.వంశీ 3110 ర్యాంకు, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477వ ర్యాంకు సాధించారని తెలి పారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు : చిలుకూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చిలుకూరు ఫీడర్, బేతవోలు సబ్ స్టేషన్ పరిధిలో బేతవోలు ఫీడర్‌కు అనుసంధానంగా ఉన్న 11 కేవీ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చిలుకూరు, బేతవోలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్‌ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడి సస్పెన్షన్

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడంటూ ఆ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అన్నెం వెంకట్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈమేరకు సోమవారం రామలక్ష్మీపురంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామశాఖ అధ్యక్షుడు అన్నెం అంజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, రాజశేఖర్, రమేష్, శివ ఉన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండలో ఉపాధి హామీ నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి గ్రామ ప్రత్యేక అధికారి పారిజాత శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అవినాష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఎండి.రఫీ, ఇర్ల నరసింహారెడ్డి, నరసింహ, హైమావతి, తిరుపతమ్మ ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీల బహూకరణ



కుర్చీలు అందజేస్తున్న దాతలు

మఠంపల్లి : మఠంపల్లిలోని పీహెచ్‌సీకి సోమవారం ఏపీలోని పల్నాడు జిల్లా మాచవరంనకు చెందిన డాక్టర్ జల్లేపల్లి నాసరయ్య, దొండపాడుకు చెందిన ఎర్రపాటి పుల్లయ్యఉషా దంపతులు రూ.27వేల విలువ గల 34 కుర్చీలను డాక్టర్ సుధాకర్‌నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌సీఎల్ వైద్యాధికారి జల్లేపల్లి శ్రీహరిరావు, డి.శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది మామిడి లక్ష్మణ్‌గౌడ్, వాణి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని స్కానింగ్ సెంటర్లను మూసివేయాలి

మునగాల : జిల్లావ్యాప్తంగా అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను తక్షణమే మూసివేయాలని గణపవరం గ్రామానికి చెందిన బీసీ విద్యార్థి సంఘం జా తీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జిల్లాలో ప్రైవేటు ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ భ్రూణ హత్యలకు పాల్ప డుతున్నారని ఆరోపించారు. సదరు ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మేక నాగేశ్వరరావు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునగాల : మండలంలోని ముకుందాపురంలో పారిశుద్ధ్య కార్మికుడు తాళ్లపాక గుర్వయ్య భార్య శ్రీదేవి అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతోంది. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి గుర్వయ్య కుటుంబానికి రూ.ఐదు వేల ఆర్థికసాయం అందజేశారు. ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు, తాళ్లపాక సైదులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడరూరల్ : కోదాడ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న అధికారులు, సిబ్బంది, నాయకులు



హుజూర్‌నగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్‌డీఓ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది



మునగాల: గ్రంథాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు



హుజూర్‌నగర్ : తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య



నేరేడుచర్ల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న ఉద్యోగులు, తదితరులు



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారి



నేరేడుచర్ల : వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ విజయలక్ష్మి



చిలుకూరులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ధ్రువకుమార్



మఠంపల్లిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ మంగా రాథోడ్, అధికారులు, సిబ్బంది



నడిగూడెంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరిత



చిలుకూరులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా క్రీడల యువజన విభాగం అధికారి రామచందర్‌రావు, అధికారులు, సిబ్బంది



అనంతగిరిలో పాల్గొన్న తహసీల్దార్ హిమబిందు, తదితరులు



గరిడేపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కవిత



హుజూర్‌నగర్‌రూరల్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ లావణ్య, సిబ్బంది



మోతె : జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకన్న, సిబ్బంది, తదితరులు



మఠంపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సురేందర్‌రెడ్డి



హుజూర్‌నగర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



హుజూర్‌నగర్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కోదాడరూరల్ : గణపవరంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

సాగులో సాంకేతిక పద్ధతులు అవలంబించాలి

గరిడేపల్లి : సాగులో సాంకేతిక పద్ధతులు అవలబించాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస, కేవీకే శాస్త్రవేత్త ఎ. కిరణ్ రైతులకు సూచించారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు వారు అవగాహన కల్పించి మాట్లాడారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపర్చడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. వెదజల్లే పద్ధతిలో పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఏఓ ప్రీతమ్‌కుమార్, ఏఈవోలు మనోజ్, స్వప్న, రియాజ్, త్రివేణి, శారద, రైతులు కీసరి సైదయ్య, మద్దా భాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోదాడరూరల్ : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1974–75 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. 50 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను చూసి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు విద్యాసాగర్, ఇక్బాల్ అహ్మద్, శేషయ్య, ఆశీర్వాదం, వెంకటరెడ్డి, పూర్వ విద్యార్థులు అల్తాఫ్ హుస్సేన్, యాదా రమేష్, కోట తిరపతయ్య, విజయశ్రీ, ఇస్మాయిల్, పైడిమర్రి రమేష్, పీతాంబర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దిర్శించర్లలో..

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003– 2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలోని మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాడు చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అచ్చయ్య, యాదయ్య, సైదిరెడ్డి, గుప్తా, వీరభద్ర శర్మ, రవీందర్, మేరీ, లలిత, జ్యోతి, పూర్వ విద్యార్థులు పాలవ్వయి లావణ్య, వనిత, జ్యోతి, స్వాతి, సుజాత, నాగరాజు, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీను, కరుణాకర్ తదితరులు ఉన్నారు.



నేరేడుచర్ల : దిర్శించర్లలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పదవ తరగతిలో టాపర్లకు సన్మానం



హుజూర్‌నగర్ : ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈఓ, జైహనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సోమవారం దొండపాడు హైస్కూల్‌లో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల టాపర్లు ఆర్.చంద్రిక, ఎం.శ్రీలక్ష్మిలను శాలువాలతో సన్మానించి షీల్డ్‌లు అందజేశారు. మండలంలో 500 మార్కులు దాటిన 50 మంది విద్యార్థులను సన్మానించి షీల్డ్‌లు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ఎం సత్తిరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మోర్తాల నాగిరెడ్డి, పీఈటీ క్రాంతికుమార్, దొంగల వీరబాబు, పిల్లి లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రావిపహాడ్‌లో బడిబాట

మోతె : మండలంలోని రావిపహాడ్ గ్రామంలో రావిపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాయకపు పరమేష్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడులల్లో నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి సాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి ఫాలోవర్స్ వాట్సాప్ గ్రూపు సభ్యులు మఠంపల్లి మండలం బక్కమంతులగూడెంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ కల్యాణం సందర్భంగా నిర్వహించే అన్నదానానికి రూ 50 ఆర్థిక చేయూత అందించారు. ఆలయ చైర్మన్ సిలువేరు నాగేశ్వరావు నాగమణికి సోమవారం హుజూర్ నగర్‌లో నగదు అందజేశారు. బాచిమంచి కొండయ్య, రాము రజని, ముక్కా ధనేష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

చిలుకూరు : మండలంలోని గ్రామాల్లో మంగళవారం నుంచి 6వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ధృవకుమార్ సోమవారం తెలిపారు. 3వ తేదీన కొండాపురంలో కొండాపురం, మాధవగూడెం గ్రామాలకు, 4న పాలెఅన్నారంలో పాలెఅన్నారం, కోదాడ మండలం బీక్యాతండా గ్రామాల రైతులకు సదస్సులు ఉంటాయని తెలిపారు. 5న బేతవోలులో బేతవోలు, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, పోలేనిగూడెం, జెర్రిపోతులగూడెం, కొమ్ముబండ తండా గ్రామాల రైతులకు, 6న చిలుకూరులో చిలుకూరు, నారాయణపురం, సీతారాంపురం, సీత్లాతండా, దూదియాతండా, జానకీనగర్, రామాపురం, ఆర్లెగూడెం, రామ్‌చంద్రానగర్ రైతులకు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : మండలంలో మంగళవారం నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మంగారాథోడ్ సోమవారం కోరారు. ఈనెల 3న అల్లీపురం జడ్పీహెచ్ఎస్‌లో అల్లీపురం, కాల్వపల్లితండాల రైతులకు, 4న చౌటపల్లిలో చౌటపల్లి, బక్కమంతులగూడెం, 5న చెన్నాయిపాలెంలో చెన్నాయిపాలెం, కిందితండారైతులకు, 6న మఠంపల్లిలో, 9న గుండ్లపల్లిలో, 10న రఘునాథపాలెంలో, 11న మట్టపల్లిలో రామచంద్రాపురంతండా, భీమ్లాతండా రైతులకు, 12న పెదవీడులో పెదవీడు, గుర్రంబోడుతండా, కృష్ణతండా, సుల్తాన్‌పూర్‌తండా, అవిరేణి కుంటతండా, లాలితండా, దొనబండతండా, 13న వర్దాపురంలో వర్దాపురం, తుమ్మలతండా, మంచ్యాతండా రైతులకు, 16న యాతవాకిళ్లలో యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, భీల్యానాయక్‌తండా, కామంచి కుంటతండా, బాడవతండా, జా మ్లాతండా రైతులకు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

హుజూర్‌నగర్ మండలంలో..

హుజూర్‌నగర్ : మండలంలో మంగళవారం నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న వేపలసింగారంలో, 4న హుజూర్‌నగర్, 5న లక్కవరం, 6న అమరవరం, 9న బూరుగడ్డలో, 10న మాచవరంలో, 11న లింగగిరిలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతగిరి మండలంలో..

అనంతగిరి : భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.హిమబిందు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 3వ తేదీన లకారంలో, 4న పాలారం, 5న యసంతాపురం, 6న చనుపల్లి, 9న గోండ్రియాల, 10న త్రిపురవరం, 11న వాయిలసింగారం, 12న ఖానాపురం, 13న అనంతగిరి, 16న తిరు అన్నారంలో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

తాడువాయిలో వైభవంగా గురప్పస్వామి జాతర



మునగాల నుంచి గురప్పస్వామి జాతరకు తరలివెళ్తున్న యాదవులు

మునగాల : మండలంలోని తాడువాయిలో యాదవ కులస్తుల ఆరాధ్యదైవమైన గురప్పస్వామి జాతర వైభవంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన యాదవులు గురప్పస్వామి పండుగకు తరలివెళ్లారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో తరలివెళ్లి స్వామివారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో యాదవులు, తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో చెలరేగిన మంటలు

గరిడేపల్లి: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాప్ సమీపంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో గ్యాస్ సిలిండర్ పైపు ఊడిపోవడంతో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న ట్రైనీ ఎస్ఐ సురేష్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లోకి వెళ్లి సిలిండర్‌ను ఆఫ్ చేశారు. ఈ ప్రమాదంలో కుర్చీలు, టేబుళ్లు, రూ.13వేల నగదు, కరెంట్ బోర్డులు, వైర్లు, వంట మాస్టర్ రాజుకు సంబంధించిన ఇంటి పట్టా కాగితాలు, ఇతర గుర్తింపు కార్డులు కాలిబూడిదయ్యాయి.

రాములు ఆశయ సాధనకు కృషిచేయాలి



చింతలపూడి రాములు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, హుజూర్‌నగర్ మాజీ సర్పంచ్ చింతలపూడి రాములు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో చింతలపూడి రాములు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు రాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు యల్లావుల రాములు, సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దే వరం మల్లీశ్వరి, నాయకులు దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, సీహెచ్.సుధాకర్, యల్లావుల రమేష్, వెంకయ్య, వెంకన్న, శ్రీనివాస్, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీని వాస్‌రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంలో మూడు గేదెలు మృతి

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో సోమవారం మూడు విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి చెందాయి. మండలంలోని తొగర్రాయికి చెందిన నాగలక్ష్మి కోదాడ పట్టణంలో ఉంటూ పాడి గేదెలను పోషిస్తూ పాల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తోంది. రోజు మాదిరిగానే తన గేదెలను గుడిబండ రోడ్డులోని వ్యవసాయ భూములవైపు మేతకు తోలుకెళ్లింది. ఈ క్రమంలో ఓ వ్యవసాయ బోరు వద్ద ఉన్న విద్యుత్ వైర్ తగిలి మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంటోంది.

జయశంకర్‌సార్ ఫొటో పెట్టలేదని ఆందోళన

మఠంపల్లి : మఠంపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో అధికారులు జాతీయ జెండా వద్ద తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌సార్ ఫొటో పెట్టకపోవడంతో పలువురు ఆందోళన చేశారు. ఈవిషయం గ్రామంలో సోషల్ మీడియాలో వైరల్ అయింది.